

మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు సరికావు

టీడీపీ పాలనలో ఒక్క మెడికల్ కళాశాల కూడా మంజూరుకాలేదు. పేద,మధ్య తరగతి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలలను పకడ్బందీ ప్రణాళికతో ప్రారంభించారు. మిగతా ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రైవేట్ పరం చేసేందుకు యత్నించింది. మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ విమర్శలు చేయడం తగదు. పేద విద్యార్థులు వైద్య విద్య చదవాలంటే రూ.లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించి, సీట్లు కేటాయించాలి.

– సాకే గంగాధర్, కంబదూరు



కూటమి ప్రభుత్వ నిర్ణయం దారుణం

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీఓ విధానం పేద వైద్య విద్యార్థులకు శాపంగా మారనుంది. పేద విద్యార్థులు కూడా డాక్టర్లు కావాలన్న ఉద్దేశంతో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం మెడికల్ సీట్లను కార్పొరేట్ పరం చేయాలన్న నిర్ణయం దారుణం. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాలలను తొందరగా పూర్తి చేయడానికి కృషి చేయాలి.

– కృష్ణమూర్తి,
సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కూడేరు



క్లుప్తంగా

నియోజకవర్గ స్థాయి మహిళల ఇస్తెమా



ఉరవకొండలో ఇస్తెమాలో పాల్గొన్న మహిళలు

ఉరవకొండ: పట్టణంలోని సయ్యద్‌షా జమాలుద్దీన్ ఖాద్రీ దర్గా ఆవరణలో ఉన్న ఆల్ జామియా తాసీరియ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి తర్బియాతివ ఇస్లాహి మహిళల ఇస్తెమా మంగళవారం ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ హజరత్ సయ్యద్ షా జమాలుద్దీన్ తాసీర్ హుసేని ఉల్ ఖాద్రి ఆధ్వర్యంలో ఇస్తెమా నిర్వహించారు. ప్రత్యేక ప్రసంగీకులు మాట్లాడుతూ అమ్మాయిలకు నమాజ్ చదవడం, ఖురాన్ పఠనంపై తర్ఫీదు ఇచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. దివ్య ఖురాన్‌లో ఉన్న 30 భాగాలపై వివరించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

అర్హుల పింఛన్లు తొలగిస్తే సహించం

కంబదూరు: అర్హులైన నిరుపేదల పింఛన్లను తొలగిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సాకే గురుమూర్తి హెచ్చరించారు. మండలంలో మాదిగలకు ప్రత్యేకంగా కేటాయించిన చర్మ,డప్పు కళాకారుల పింఛన్లను తొలగించాలని కూటమి నేతలు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీనిపై ఎంపీడీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ఎమ్మార్పీఎస్‌నాయకులు మంగళవారం ఆందోళన చేశారు. అనంతరం ఏఓ ఆంజనేయులుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శివ, అనిల్‌కుమార్, రామన్న, బాబు, రాజు, రామమూర్తి, అండేపల్లి హరి,వెట్టి తిప్పేస్వామి, మండల అధ్యక్షుడు గంపల రామాంజి,వన్నూరప్ప,నారాయణ, రాజశేఖర్, కార్తీక్, నవీన్‌కుమార్, భాస్కర్, వీరేష్, శేషు, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మారెమ్మ జాతర

బొమ్మనహాళ్: మండలంలోని ఉప్పరహాళ్ క్రాస్‌లో వెలసిన మారెమ్మ దేవి ఊరిదేవర మంగళవారం ఘనంగా జరిగింది. సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. మంగళవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున కుంభాల మహోత్సవం నిర్వహించారు. గంగాజలంతో అభిషేకించి, అమ్మవారికి పుష్పాలంకరణ చేసి కుంభాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక





స్వప్న, జ్యోతిరాయ్

ఉరవకొండ: ఈనెల 26 నుంచి 30 వరకు జార్ఖండ్‌లో జరగనున్న జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు రాష్ట్ర జట్టుకు ఇద్దరు ఉరవకొండ విద్యార్థులు ఎంపికయ్యారు. వజ్రకరూరు మండలం చిన్నహోతూరుకు చెందిన జ్యోతిరామ్, ఉరవకొండకు చెందిన స్వప్న ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లా జె.పంగులూరులో ఈనెల 15 నుంచి 17 వరకు రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో 13 జిల్లాలకు చెందిన 170 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఇందులో అద్భుత ప్రతిభ చూపిన 15 మంది బాలికలు, 15 మంది బాలుర జట్లను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విద్యార్థులను ఆంధ్ర ఖోఖో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి, జిల్లా సంఘం ప్రతినిధి వై.భీమిరెడ్డి, నగ్రాశేకన్న, నిరంజన్, సీనియర్ పీడీ మారుతీప్రసాద్ అభినందించారు.

యువకుడు ఆత్మహత్య

కళ్యాణదుర్గం రూరల్: ఉపోంక గ్రామానికి చెందిన శ్రీకాంత్ (28) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. ఉపోంక గ్రామానికి చెందిన శ్రీకాంత్, మమత దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. శ్రీకాంత్ బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రూ.5లక్షల వరకు అప్పు చేశాడు. రుణదాతల ఒత్తిళ్లు అధికం కావడంతో అప్పు తీర్చే మార్గంలేక గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పౌష్టికాహారం తీసుకోవాలి..

కంబదూరు: గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకుంటే రక్తహీనత బారిన పడకుండా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో పోషకార మాసోత్సవాలను నిర్వహించారు. కార్యకర్తలు సంపత్తమ్మ, విజయ నిర్మల, మరియమ్మ, సరోజమ్మ పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ జయరాంరెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనత దూరం



కొనకొండ్లలో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ కడుపులో నులి పురుగులు ఉంటే విద్యార్థులు క్రమం తప్పకుండా ఆల్బెండజోల్ గుళికలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు.

కంబదూరు: ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగులకు చెక్ పెట్టవచ్చని వైద్యాధికారులు ఆసియా, ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఏడాది నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు.

కూడేరు: ఆల్బెండజోల్ గుళికలతో చిన్న పిల్లల్లో నులి పురుగులను అరికట్టొచ్చని హెల్త్ సూపర్ వైజర్ రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

బెళుగుప్ప: నులిపురుగులను నివారిస్తేనే ఆరోగ్యంగా ఉండొచ్చని నులిపురుగుల నిర్మూలన ప్రోగ్రాం జిల్లా మానిటరింగ్ అధికారి రవికుమార్ తెలిపారు. మంగళవారం రమనేపల్లి, కాలువపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు.వైద్యాధికారులు లోకేష్, కార్తీక్‌రెడ్డి, ప్రియాంక ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీహెచ్ఈఓ విజయ్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, సీహెచ్ఓ సుబాన్, హెచ్ఎం ప్రమీళ పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన డీవార్మింగ్ కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాంరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధమ్మ, వైద్య సిబ్బంది లీలావతి, శోభాలత, ఏఎన్ఎం భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు అపర్ణ, విశాల పాల్గొన్నారు.

11,850 మందికి మాత్రల పంపిణీ

గుమ్మఘట్ట: మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలోని 56 ప్రభుత్వ పాఠశాలలు, 67 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 11,850 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి మంగళవారం తెలిపారు. మిగిలిన చిన్నారులకు ఈ నెల 25న మాత్రలను అందిస్తామని సీహెచ్ఓ మురళీధర్ తెలిపారు.

వజ్రకరూరు: వజ్రకరూరు, చాబాల, కొనకొండ్లలో నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు మోనాలిసా, మల్లెల జగదీష్, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జోనాథన్, ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ బాబావలి, ఆశాకార్యకర్త సుజాత, హెచ్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీల వైద్యాధికారులు శ్రీలక్ష్మీ, గీతాభార్గవి ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉద్దేహాళ్, లింగదహాళ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఏఎన్ఎంలు గోవర్దన్, వెంకటరమణ, అలివేలు, ప్రధానోపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి విశ్వ పరామర్శ



వెంకటరామిరెడ్డిని పరామర్శిస్తున్న విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: మండలంలోని కొర్రకోడుకు చెందిన వైఎస్సార్ సీపీ నేత వెంకటరామిరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, మండల నాయకులు ఉన్నారు.

ఉలవలు పంపిణీ

కూడేరు: మండలంలోని కమ్మూరులోని రైతు సేవా కేంద్రంలో రైతులకు 80 శాతం సబ్సిడీతో ఏఓ విజయ కుమార్, సర్పంచ్ రంగారెడ్డి చేతుల మీదుగా ఉలవలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఏఏ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములవుదాం



రాయదుర్గంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం



బ్రహ్మసముద్రంలో ర్యాలీ చేస్తున్న అధికారులు



బొమ్మనహాళ్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పారిశుధ్యం మెరుగునకు యువత ముందుకు రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్వచ్ఛ తా హీ సేవ కార్యక్రమాన్ని రాయదుర్గం పురపాలక సంఘంలో ప్రారంభించారు. వైస్ చైర్మన్లు వలి బాషా, శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు శారదాదేవి, నసీమా, గౌని లావణ్య, గోవిందరాజులు, ఫకృద్దీన్, వన్నూరుస్వామి, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఎంపీడీఓ దాసానాయక్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులతో కలిసి మంగళవారం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి, ఈఓఆర్డీ వెంకట్ నాయుడు, ఎంఈఓ 2 కృష్ణానాయక్ , ఉపాధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలో ఉరవకొండ మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేశారు. వైద్య ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు.

కూడేరు: కూడేరు బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి అధికారులు మంగళవారం మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఏఓ నాగభూషణ రెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపాల్ కమిషనర్ వంశీ కృష్ణ తెలిపారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 17 వార్డులో డ్రైనేజీ, రోడ్లను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో డీఈ సురేష్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ర్యాలీ చేశారు. తహసీల్దార్ మునివేలు, ఈఓపీఆర్‌డీ దాస్, ఎస్ఐ నబీరసూలు, ఎంఈఓ మల్లికార్జున, సర్పంచు వన్నమ్మ, హెచ్ఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ఊర్మిళ, ఎంపీడీఓ మల్లారెడ్డి, ఈఓఆర్డీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

వజ్రకరూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సర్పంచు తిరుపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం జరుట్లరాంపురం, వజ్రకరూరు, చాబాల గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు మోనాలిసా, మల్లెలజ గదీష్,ఎంపీడీఓ విజయలలిత,గ్రామకార్యదర్శులు శ్రీధర్‌రావు,వెంకటేష్, హెచ్ఎం రాజేష్,సచివాలయ ఉద్యోగులు, గ్రామకార్యదర్శి మురళి, ఉపాధ్యాయులు రామప్పచౌదరి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని ఎంపీడీఓ నరసింహమూర్తి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సురేష్ బాబు,సీహెచ్ఓ మురళీధర్,హెల్త్ సూపర్‌వైజర్ ఆదిబయమ్మ, సర్పంచ్ రాజేష్, వెలుగు ఏపీఎం కళానాయక్,ఆ ర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత పాల్గొన్నారు.

శెట్టూరు: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు రావని జీసీడీఓ వాణిదేవి, తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాంరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో స్వచ్ఛతే హి సేవా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, వీఆర్ఓ తిప్పేస్వామి, డిజిటల్ అసిస్టెంట్ నాగరాజు, హెచ్ఎం ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ జయరాం రెడ్డి తెలిపారు. మంగళవారం స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ కే రవిశంకర్, డాక్టర్ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుందుర్పి: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీపీ కమలమ్మ, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తదితరులు తెలిపారు. మంగళవారం కుందుర్పిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేశారు. ఎంఈఓ తిప్పేస్వామి, సర్పంచ్ మారుతేశ్వరి పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

- మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



తూముకుంట జగదీష్ భార్య రోజాను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కుందుర్పి: ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య భరోసా కల్పించారు. టీడీపీ నాయకుల దాడిలో గాయపడి జిల్లా కేంద్రంలోని చికిత్స పొందుతున్న తూమకుంట వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు జగదీష్, రోజా తదితరులను రంగయ్య మంగళవారం పరామర్శించారు. వారికి అండగా ఉంటామని, ధైర్యం చెప్పారు. పార్వతీ నగర్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వడ్డే ఆదెప్ప ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడి, సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడికెళ్లి పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులతో మాట్లాడారు. ఎంపీ వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రంగయ్య పర్యటన

బ్రహ్మసముద్రం : మండలంలోని పిల్లలపల్లిలో జరిగిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆంజనేయులు కుమారుడి కేశకండన వేడుకలకు మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం కోనాపురంలో మారెమ్మ జాతరకు హాజరయ్యారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధరప్ప, మాజీ ఎంపీపీ మహదేవప్ప ఆహ్వానం మేరకు హాజరై, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ తలారి రాజకుమార్, సర్పంచ్ తలారి గోవిందప్ప, మహిళా నాయకురాలు ప్రియాంక, నాయకులు గొల్ల సూరి, ఎమ్మెస్ హనుమంతరాయుడు, కరణం రాహుల్, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, నూతిమడుగు రాజగోపాల్, బిక్కిహరి, నరసింహులు, హనుమంత్ రెడ్డి, బాధపల్లప్ప, డాక్టర్ బొమ్మయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షెక్షావలి, బేరీల రాజు, రంగయ్య, రవికుమార్, జానీ, గోవింద, పాల్గొన్నారు.

ఐక్యతకు ప్రతీక హరియాలి తీజ్ వేడుకలు



రూపానాయక్‌తండాలో తీజ్ ఉత్సవాల్లో భాగంగా పుట్టమట్టి, ఇసుక, సేంద్రియ ఎరువు తీసుకెళ్తున్న దృశ్యం

వజ్రకరూరు: హరియాలి తీజ్ వేడుకలు ఐక్యతకు ప్రతీక అని బంజారాల సంఘం ప్రతినిధులు అన్నారు. మంగళవారం హరియాలితీజ్ వేడుకల్లో భాగంగా రూపానాయక్ తండా (వెంక టాంపల్లి పెద్ద తండా)లో మూడు గ్రామాల తండావాసులు గంపల్లో గోధుమలు వేయడం అత్యంత సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నవసృష్టికి బీజం తేజ్ ఉత్సవాలని, గోధుమ మొక్కలు పచ్చగా పెరిగినట్లే బంజారాల జీవితాలు సుఖసంతోషాలు వర్ధిల్లాలని, సేవాలాల్ మహరాజ్, సామాసంగ్ మహరాజులను స్మరించుకుంటూ కీర్తనలు పాడారు. 24న ఢమోలి, 25న ఘణగోర్, శివపార్వతుల కల్యాణం, 26న తీజ్ మొక్కలు, దేవిదేవతలను భోగ్ నిర్వహించనున్నట్లు బంజారా సంఘం ప్రతినిధి ఎస్కే సుబ్రమణ్యం నాయక్ తెలిపారు. అనంతరం సమర్పణ, నిమజ్జనం తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు సంఘం ప్రతినిధి వెల్లడించారు. కార్యక్రమంలో బంజారా సంఘం పెద్దలు ఎస్కే కేశవనాయక్, దాసునా యక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్‌నాయక్, బంజారా గిరిజన సమైఖ్య జాతీయ అధ్యక్షుడు మహేష్‌నాయక్, బంజారాస ంఘం నాయకులు ఉమాపతినాయక్, ఉదానాయక్, అలానాయక్, నరసన్ననాయక్, వాల్యానాయక్, మంగా నాయక్ పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి హిందూ మహాగణపతి



కణేకల్లులో వినాయకున్ని ఊరేగిస్తున్న దృశ్యం



నిమజ్జనానికి తరలుతున్న హిందూ మహాగణపతి

రాయదుర్గం టౌన్: స్థానిక వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో ఆదియోగి శివుడి రూపంలో కొలువుదీర్చిన హిందూ మహాగణపతిని మంగళవారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఈ క్రమంలో శోభాయాత్ర నేత్రపర్వంగా సాగింది. భారీగా భక్తులు తరలిరావడంతో రాయదుర్గం వీధులు జనసంద్రమయ్యాయి. కణేకల్లు రోడ్డు, లక్ష్మీబజార్, అనంతపురం రహదారి, పాత బస్టాండ్, వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు మీదుగా శోభాయాత్రగా సాగుతూ కణేకల్లు క్రాస్‌లోని హెచ్చెల్సీలో నిమజ్జనం చేశారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

కణేకల్లు: కణేకల్లులో 11 రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న స్వయంభేశ్వర పుత్ర వినాయకుడిని భక్తులు మంగళవారం అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా వినాయకుడికి విశిష్ట పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో ఉంచి మెయిన్ రోడ్డులో ఊరేగించారు. డీజే ఆటపాటలతో యువత ఊరేత్తించారు. స్వయంభేశ్వరస్వామి ఆలయం నుంచి దిగువవీధి వరకు అక్కడి నుంచి రామనగర్ వరకు వినాయకున్ని ఊరేగించి, హెచ్చెల్సీ కాలువలో నిమజ్జనం చేశారు.

మహాగణపతి లక్కీడిప్ కారు విజేతలు వీరే

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కొలువుదీరిన హిందూ మహాగణపతి మంటపం వద్ద లక్కీడిప్ విజేతలను మంగళవారం సాయంత్రం ప్రకటించారు. మొదటి బహుమతి ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌ను రాయదుర్గం మండలం గ్రామదట్లకు చెందిన ఎస్.చిక్కణ్ణ దక్కించుకోగా, రెండో బహుమతిని ఎలక్ట్రిక్ స్కూటీని ఓబుళాచారి రోడ్డులోని భజంత్రి ఆనంద్ దక్కించుకున్నాడు. వీరితోపాటు 10 మందికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. మొదటి, రెండో లక్కీడిప్ విజేతలను వినాయక సమితి నిర్వాహకులు సత్కరించి బహుమతులను అందజేశారు.

జాతీయ స్థాయి చెస్ టోర్నీ విజేత సాయిఫణీంద్ర



ఫణీంద్రను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక మహాత్మా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న ముండబండ సాయి ఫణీంద్ర జాతీయ స్థాయి చెస్ టోర్నీలో విజేతగా నిలిచారు. మంగళవారం మహాత్మా కళాశాలలో ప్రిన్సిపాల్ బసవరాజు, ఏఓ సంపత్ మాట్లాడుతూ భీమవరంలో ఈనెల 13 నుంచి 15 వరుకు అనసూయ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి చెస్ పోటీలు జరిగాయన్నారు. ఈపోటీల్లో జిల్లా నుంచి ఫణీంద్ర పాల్గొని బీలో 1500 రేటింగ్ మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఫణీంద్రకు కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చేతులమీదుగా రూ.10 వేల నగదు, సర్టిఫికెట్, కప్ అందించినట్లు తెలిపారు.

వేతనాలు మంజూరు చేయండి

వజ్రకరూరు: పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కొనకొండ్ల గ్రామానికి చెందిన గ్రామ వలంటీర్లు కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీఓ విజయలలితను కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ 2019 ఆగస్టు నుంచి కొనకొండ్ల గ్రామంలో గ్రామ వలంటీర్లుగా పనిచేస్తున్నామని, కొనిన నెలలుగా జీతాలు మంజూరు కాలేదన్నారు.

ప్రజలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

రాయదుర్గంటౌన్: నిత్యావసర ధరలతోపాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకొచ్చిన తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంజీవప్ప విమర్శించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నిత్యావసర ధరలను అందుబాటులోకి ఉంచుతామని మోసం చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో పల్లెనిద్ర చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగార్జున, సీపీఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్, నరసింహులు, పార్వతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పేదింట మెరిసిన ఆణిముత్యం



రోహిత్‌కుమార్

విడపనకల్లు: మండలంలోని కరకముక్కలకు చెందిన పరంగి రోహిత్ కుమార్ నీట్‌లో 1,93,087 ఆలిండియా ర్యాంకు, 6,776 స్టేట్ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. తమ కుమారుడు నీట్‌లో మంచి ర్యాంకు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని రోహిత్‌కుమార్ తల్లిదండ్రులు రవీంద్రప్రసాద్, నీలావతి సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఉరవకొండలో ర్యాలీ చేస్తున్న విశ్వ బ్రాహ్మణ సంఘం, బీఎంఎస్ నాయకులు

ఉరవకొండ: విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మంగారి మఠం నుంచి విశ్వకర్మ భగవాన్ చిత్రపటాన్ని వాహనంలో ఉంచి బైపాస్‌లోని ఈశ్వరమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు జగదీష్ ఆచారి, కృష్ణచారి గోపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ర్యాలీలో విశ్వబ్రాహ్మణ సంఘంతో పాటు కార్మిక అనుబంధ సంఘం బీఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. రాయదుర్గం విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం, కాళికాంబ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో కంసలవీధిలో వెలసిన శ్రీకాళికాంబదేవి ఆలయంలో ఉత్సవాలు జరిపారు.

వైద్య విద్యార్థులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య

ఉరవకొండ: వైద్య విద్యార్థులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య హెచ్చరించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభలు ప్రారంభమయ్యాయి. రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యపై కక్ష కట్టిందన్నారు. పేదలకు వైద్య విద్యను దూరం చేయడానికి కూటమి సర్కార్ కుట్ర పన్నుతోందన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి పూనుకుందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయాలనే ఆలోచన విరమించుకోకపోతే ఉద్యమిస్తామన్నారు.

ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎస్ఎం హరూన్ రషీద్ ఎంపిక: అనంతరం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఎస్ఎం హరూన్ రషీద్, ఉపాధ్యక్షులుగా రాజు, లెనిన్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా తగ్గుపర్తి చందు, సహాయ కార్యదర్శిగా నవీన్, చందుతో పాటు 21 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది కౌన్సిల్ సభ్యులు ఎంపిక అయ్యారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కళ్యాణదుర్గం రూరల్: ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం సమావేశం నిర్వహించారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక: ఏఐఎస్ఎఫ్ కళ్యాణదుర్గం నియోజకవర్గ నూతన కమిటీని జిల్లా కార్యదర్శి కుల్లాయిస్వామి అధ్యక్షత ఎంపిక చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా సిద్దు, ఉపాధ్యక్షుడిగా హర్షవర్ధన్, మౌలిక, కవిత, సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శులుగా బాలు, ఆసిఫ్, సైలు, 21 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా కోశాధికారి హనుమంతు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.